# Tree Plantation Press Clippings Date: 13.10.2013

## మొక్కలతో భూతాప నివారణ: ఈసీఐఎల్ సీఎండీ



మొక్కలను నాటుతున్న ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్, ఇతర అధికారులు

**కుషాయిగూడ, న్యూస్‌టుడే:** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తోడ్పడాలని ఈసీఐఎల్ కంపెనీ సీఎండీ పి.సుధాకర్ పేర్కొన్నారు. శనివారం ఈసీఐఎల్ కంపెనీ నలంద స్కూల్ కాంప్లెక్స్‌లో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఎండీ సుధాకర్ మాట్లాడుతూ... పెరుగుతున్న కాలుష్యం, భూతాపం నివారణకు విరివిగా చెట్లను పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా కంపెనీలో ఉత్పన్నమయ్యే వ్యర్థ మురుగునీటిని శుద్ధిచేసి మొక్కల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూడున్నర ఎకరాలలో కొబ్బరి, జామ, నారింజ, దానిమ్మ, ఉసిరి, మామిడి, తదితర 150 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ డైరెక్టర్ పర్సనల్ వి.ఎస్.వి.బాబు, డైరెక్టర్ ఫైనాన్స్ కిషోర్ రుంగ్టా, తదితరులు పాల్గొన్నారు.

*Eenadu, Date: 13.10.2013*

## ఈసీఐఎల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం



కుషాయిగూడ, న్యూస్‌లైన్: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ఆవరణలో శనివారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సుధాకర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నలంద కాంప్లెక్స్‌ను ఆనుకొని ఉన్న మూడున్నర ఎకరాల స్థలంలో కొబ్బరి, జామ, మామిడి, నారింజ, అంజీర, నేరేడు, మారేడు, ఉసిరి, నిమ్మ తదితర మొక్కలను నాటారు. ఈ స్థలాన్ని సుందర ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వి.ఎస్.వి.బాబు, కిశోర్ రుంగ్టా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

*Sakshi, Date: 13.10.2013*



*ईसीआईएल द्वारा समग्र विकास कार्यक्रम के अंतर्गत नालंदा कॉम्प्लेक्स में आयोजित वृक्षारोपण कार्यक्रम में पौधा रोपते ईसीआईएल के सीएमडी पी. सुधाकर।*